సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

---

**తేదీ: 10/09/2019**

**ది కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లి., కరాద్, మహారాష్ట్ర –బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు),సెక్షన్ 35 A (సెక్షన్ 56 తో కలిపి) క్రింద జారీచేసిన నిర్దేశాలు - అమలుకాలం పొడిగింపు**

నవంబర్ 07, 2017 తేదీ జారీచేసిన ఆదేశాలు DCBS.CO.BSD-1/D-4/12/22/126 /2017-18 ద్వారా,**ది కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లి., కరాద్, మహారాష్ట్ర,** నవంబర్ 09, 2017 పని ముగింపు వేళలనుండి, ఆరు నెలల కాలానికి నిర్దేశాల పరిధిలోకి తేబడినది. ఈ ఆదేశాలు ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, మార్చ్ 07, 2019 తేదీ జారీచేసిన చివరి ఆదేశాలు DCBR.CO.AID/No.D-36/12.22.126/2018-19 ద్వారా, సెప్టెంబర్ 09, 2019 వరకు పొడిగించబడినవి.

2. రిజర్వ్ బ్యాంక్, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) సెక్షన్ 35 A, (సెక్షన్ 56తో సహా), సబ్-సెక్షన్ (1), ద్వారా తమకు దఖలుపరచబడ్డ అధికారాలు వినియోగించి, DCBR.CO.AID/No.D-36/12.22.126/2018-19 తేదీ నవంబర్ 07, 2017 ద్వారా పైన పేర్కొన్న బ్యాంకుకు జారీ చేయబడి, చివరిగా సెప్టెంబర్ 09, 2019 వరకు పొడిగించబడ్డ నిర్దేశాలు, మరొక ఆరు నెలల వరకు (అనగా సెప్టెంబర్ 10, 2019 నుండి మార్చ్ 09, 2020 వరకు) బ్యాంకుకు వర్తిస్తాయని, DCBR.CO.AID/No.D-13/12.22.126/2019-20 తేదీ సెప్టెంబర్ 05, 2019 ద్వారా ఆదేశించడం జరిగిందని, ప్రజలకు తెలియజేయడమైనది. ఈ ఆదేశాలు తిరిగి సమీక్షించవచ్చు.

3. పైన పేర్కొన్న నిర్దేశాలలోని ఇతర నియమ నిబంధనలలో, ఎట్టి మార్పూ లేదు.

4. కాలపరిమితి పెంచుతూ, సెప్టెంబర్ 05, 2019 తేదీన జారీచేసిన ఆదేశాల ప్రతి, **కరాడ్ జనతా సహకారి బ్యాంకు** ఆవరణలో, ప్రజల సమాచారార్ధం, ప్రదర్శించబడినది.

5. పైన తెలిపిన కాలపరిమితి పొడిగింపు మరియు / లేక మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకుయొక్క ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడిందని రిజర్వ్ బ్యాంక్ సంతృప్తి చెందినట్లుగా, ఏ మాత్రమూ భావించరాదు.

**యోగేశ్ దయాల్**

**పత్రికా ప్రకటన: 2019-2020/658** చీఫ్ జనరల్ మానేజర్